# బాలల రామాయణం



# విషయ సూచిక


1. శ్రీరామ జననం. . . . . . . . . 5
2. అయోధ్యకు విశ్వామిత్రుడి ఆగమనం. . . . . . . . 6
3. అరణ్యంలో. . . . . . . . . . 7
4. సీతాపరిణయం. . . . . . 9
5. అయోధ్యలో. . . . . . . 12
6. నిస్సహాయస్థితిలో దశరథుడు. . . . . . . 12
7. శ్రీరాముడు వనవాసానికి బయలుదేరటం. . . . . . 13
8. భరతుడు అయోధ్యకు తిరిగి రావడం. . . . . . . 15
9. భరతుడు రాముణ్ణి కలుసుకోవడం. . . . . . 16
10. శూర్పణఖ రాక . . . . . . 18
11. బంగారు జింక. . . . . . 19
12. రాముడి విరహవేదన. . . . . . . 21
13. కబంధుని వధ . . . . . . . . 22
14. శబరికి శ్రీరామ దర్శనం. . . . . . . 23
15. సుగ్రీవుడితో మైత్రి. . . . . . . . . 24
16. వాలి సంహారం. . . . . . . . 25
17. సీతాన్వేషణ. . . . . . 27
18. హనుమంతుడు లంకను దహించటం.. . 31
19. అశోకవన విధ్వంసం. . . . . . . 33
20. లంకాద్వీపంపై దండయాత్ర. . . . . . . . 37
21. మహాసంగ్రామం. . . . . . . . 39
22. హనుమంతుడు సంజీవనీ తీసుకురావటం.. . 42
23. ఇంద్రజిత్తు మరణం.. . . . . . . . 43
24. రావణుడు నేలకూలటం. . . . . . . 45
25. రామ పట్టాభిషేకం . . . . . . . . . 45

# బాలల రామాయణం

## శ్రీరామ జననం

దశరథుడు కోసల రాజ్యానికి మహారాజు, ఈయన ప్రఖ్యాతి గాంచిన ఇక్ష్వాకువంశ చక్రవర్తి. ఈయన పరిపాలన ఆదర్శప్రాయంగా ఉండేది. ప్రజల మంచిచెడ్డలను చక్కగా గమనిస్తూ, వారిని కన్న బిడ్డల్లా చూసుకునేవాడు. ఈ కారణంగా ప్రజలందరికీ దశరథ మహారాజంటే ఎంతో అభిమానం. ఆయన పాలనలో రాజ్యం అన్ని విధాలా సుభిక్షంగా ఉన్నా, ఆయనకు మాత్రం సంతాన భాగ్యం లేదనే కొరత ఉంటూవుండేది.

ఒక శుభముహూర్తాన దశరథ మహారాజు సంతాన ప్రాప్తికై ఋష్యశృంగ మహర్షి ఆధ్వర్యంలో పుత్రకామేష్టియాగం చేయించాడు.

ఆ కాలంలో రావణుడనే క్రూరుడైన రాక్షసుడు ఉండేవాడు. అతడు బ్రహ్మదేవుని వరప్రసాదంతో విర్రవీగి దేవతలను, ఋషులను నానా హింసలు పెడుతూండేవాడు. ఈ హింసలు భరించలేక



దేవతలు బ్రహ్మదేవునితో కలసి, శ్రీమహావిష్ణువు వద్దకు వెళ్ళి ఆయనతో – "మహాప్రభో! ఈ దుష్ట రావణుణ్ణి సంహరించి మమ్మల్ని రక్షించు" అని మొరపెట్టుకున్నారు. అందుకు శ్రీమహావిష్ణువు మందహాసంతో... "సరే! నేను దశరథుడి పుత్రుడిగా జన్మించి, రావణుని సంహరిస్తాను" అని అభయం ఇచ్చాడు.

ఋష్యశృంగ ముని మంత్రాలను ఉచ్చరిస్తూ ఉంటే దశరథుడు యాగంలో హవిస్సు ఇవ్వసాగాడు. దేవతలు సంప్రీతి పొందారు. అగ్నికుండం నుండి ఒక తేజోమూర్తి ఆవిర్భవించి, దశరథుడికి ఒక పాత్రను అందిస్తూ, "నీ యాగానికి సంప్రీతులైన దేవతలు ఈ దివ్యపాయసం నీకు సమర్పిస్తున్నారు. ఈ పాయసాన్ని నీ పట్టమహిషులకు పంచిపెట్టు. నీ కోరిక ఈడేరుతుంది" అన్నాడు.



దశరథుడు పరమానందంతో ఆ పాయసాన్ని స్వీకరించి తన భార్యలైన కౌసల్య, సుమిత్ర, కైకేయిలకు పంచి ఇచ్చాడు. కాలక్రమాన దైవాంశసంభూతులైన నలుగురు పుత్రులు వారికి కలిగారు. శ్రీమహావిష్ణువే రాముడుగా అవతరించి కౌసల్యకు జన్మించాడు. ఆదిశేషుడు లక్ష్మణుడుగా సుమిత్రకు జన్మించాడు. భరతుడికి కైకేయి తల్లి అయింది. సుమిత్రకు శత్రుఘ్నుడు రెండో కుమారుడు.

శ్రీరాముడు జన్మించిన ఆ రోజును 'శ్రీరామనవమి' అనే పండుగదినంగా ప్రజలు నేటికీ వేడుకతో జరుపుకుంటారు.

## అయోధ్యకు విశ్వామిత్రుడి ఆగమనం

నలుగురు రాకుమారులూ దినదినప్రవర్ధమానులు అయ్యారు. బ్రహ్మర్షియైన వసిష్ఠుడు వీరి కులగురువు. ఆయన వీరికి వేదాలు నేర్పించాడు. విలువిద్య, గుఱ్ఱపుస్వారీ, మల్ల యుద్ధం మొదలైన సకల విద్యల్లోను వీరు ప్రవీణులయ్యారు.

ఒకనాడు విశ్వామిత్ర మహర్షి అయోధ్యకు వచ్చాడు. దశరథుడు సముచితరీతిన అర్ఘ్యపాద్యాలిచ్చి ఆయనను సాదరంగా ఆహ్వానించాడు. "మీ రాక వల్ల నేను ధన్యుడినయ్యాను. ఏ రీతినైనా మిమ్మల్ని సేవించే భాగ్యం



కలిగితే చరితార్థుడినవుతాను" అన్నాడు. అప్పుడు విశ్వామిత్రుడు, "మహారాజా! మంచిది. కొంతమంది రాక్షసులు నా యజ్ఞయాగాలకు విఘ్నం కలిగిస్తున్నారు. వారిని హత మార్చడానికి రాముణ్ణి నాతోపాటు పంపాలి" అన్నాడు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Balala+Ramayanam**

* * *